www.aksharadarbar.com
శనివారం 13, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 137 | పేజీలు : 04 | వెల : 05

రూ.12.15 కోట్లతో
ఆలయ అభివృద్ధి పనులు

- కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మౌలిక వసతుల కల్పన
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

04

రియల్ డీల్ !

నాన్ లేఅవుట్ ప్లాట్లకు దర్జాగా రిజిస్ట్రేషన్లు



- అక్రమ వెంచర్లను ప్రోత్సహిస్తున్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు
- గజానికి రూ.2 వందలపైనే ముట్టజెప్తున్న రియల్టర్లు
- అక్రమార్జన కోసం నిబంధనలకు పాతరేస్తున్న కొందరు సబ్ రిజిస్ట్రార్లు
- అక్రమ వెంచర్ల వ్యవహారంపై నిఘా విభాగాల ఆరా
- రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కేంద్రంగా దందా

కొందరు రియల్టర్ల ఆగడాలు మితి మీరుతున్నాయి. అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారు. తమ రియల్ దందాకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలనే అడ్డాగా మార్చుకుంటున్నారు. సబ్ రిజిస్ట్రార్లు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ఆఫర్స్ తో దర్జాగా అక్రమాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. స్వప్రయోజనాల కోసం అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసం చేస్తూ సర్కార్ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. రియల్టర్లు విసిరే కాసులకు కక్కుర్తి పడుతున్న కొందరు సబ్ రిజిస్ట్రార్లు రూల్స్ ను తుంగలో తొక్కి అక్రమాలకు సహకరిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా గ్రేటర్ వరంగ ల్ పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ వెంచర్లకు అధికారులే అండగా నిలుస్తుండటం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసిన సబ్ రిజిస్ట్రార్లు కొందరు బరితెగించి నాన్ లేవుట్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతి ఫలంగా గజానికి రూ.2 వందలకుపైనే రియల్టర్ల నుంచి పుచ్చుకుంటున్నట్లు తెలిసింది. ఏరియా డిమాండ్, మార్కెట్ ధరను ను బట్టి రియల్టర్లు గజానికి రూ. 300, రూ.400 వందల వరకు కూడా ముట్టజెప్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో ముందు డీల్ కుదుర్చుకొన్న తర్వాతే వెంచర్ల కోసం భూములు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాజాగా హనుమకొండలో రెడ్డిపురం వద్ద హైవే సమీపంలో నాలుగున్నర ఎకరాల్లో అక్రమ వెంచర్ వెలిసినట్లు తెలిసింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ అక్రమ వెంచ ర్ల వ్యవహారంపై నిఘా విభాగాలు కూడా లోతుగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

-అక్షర దర్బార్, ప్రతినిధి

03

నెంబర్ 9
హస్తం ఆపరేషన్

- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు
- తాజాగా హస్తం గూటికి చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- ఇప్పటి వరకు మొత్తం 9 మంది ఎమ్మెల్యేలు జంప్
- అదే బాటలో మరికొందరు ఎమ్మెల్యేలు..?
- 65 నుంచి 74కు చేరిన కాంగ్రెస్ బలం
- అసెంబ్లీ సమావేశాలకు ముందే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ ఎల్పీ విలీనం ?

02

తెలంగాణలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కొనసాగుతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్... ఆ తరువాత బీఆర్ఎస్‌ను ఖాళీ చేసే పనిలో పడింది. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరుతున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా.. శనివారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గూలాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి హస్తం గూటికి చేరారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. రేవంత్ రెడ్డి అరికెపూడి గాంధీకి కాంగ్రెస్ పార్టీ కప్పి సాదరంగా ఆహ్వానించారు. గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరుకున్నారు. గాంధీ చేరికతో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. దీంతో అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 65 నుంచి 74కు చేరింది. త్వరలోనే మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతుండగా ఆలోపు వీలైనంత మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. – అక్షర దర్బార్, హైదరాబాద్

బీజేపీతో టచ్ లో
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- కానీ రాజీనామా చేసి రావాలని షరతు విధిస్తుండటంతో వెనుకడుగు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్ చేర్చుకుంటుంది
- రాష్ట్రంలో ఎప్పుడైనా... ఏమైనా జరగవచ్చు
- బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి

02

క్రిప్టో కరెన్సీ మోసం

- రూ.5 కోట్ల పెట్టుబడితే రూ.15 కోట్లు వస్తాయన్న చీటర్లు
- ఢిల్లీకి చెందిన ముగ్గురు నేరస్తుల అరెస్ట్

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

హస్తం ఆపరేషన్ నంబర్ 9

- తాజాగా హస్తం గూటికి చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- ఇప్పటి వరకు మొత్తం 9 మంది ఎమ్మెల్యేలు జంప్
- అదే బాటలో మరికొందరు ఎమ్మెల్యేలు..?
- 65 నుంచి 74కు చేరిన కాంగ్రెస్ బలం
- అసెంబ్లీ సమావేశాలకు ముందే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ ఎల్పీ విలీనం ?

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

అక్షర దర్బార్, హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కొనసాగుతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్... ఆ తరువాత బీఆర్ఎస్‌ను ఖాళీ చేసే పనిలో పడింది. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరుతున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా.. శనివారం శేరి లింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గూలాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి హస్తం గూటికి చేరారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. రేవంత్ రెడ్డి అరికెపూడి గాంధీకి కాంగ్రెస్ పార్టీ కప్పి సాదరంగా ఆహ్వానించారు. గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరుకున్నారు. గాంధీ చేరికతో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. దీంతో అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 65 నుంచి 74 కు చేరింది. త్వరలోనే మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవ ుతుండగా ఆలోపు వీలైనంత మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది.

తొమ్మిది మంది వీళ్లే..

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ హస్తంగూటికి చేరారు. దానం నాగేందర్ చేరిక తర్వాత బీఆర్ఎస్ అప్రమత్తమైంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. పార్టీలో కొనసాగాలని వారి భవిష్యత్తుపై హామీ ఇచ్చారు. అయితే కేసీఆర్ బుజ్జగింపులకు తలొగ్గని ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ కారు దిగి హస్తం పార్టీలో చేరిపోయారు. అయితే వీరి తర్వాత నెక్స్ట్ ఎవరు చేరుతారనేది ఆసక్తికరంగా మారింది.

గ్రేటర్ పరిధి నుంచి మరికొందరు

గతంలో సీఎల్పీని విలీనం చేసిన విధంగా.. ఇప్పుడు బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుంది. ఈనెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ లోపు కారు పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకొని, బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ఉంది. ఈక్రమంలోనే ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశం అయ్యారు. శ్రీధర్‌బాబుతో సమావేశమైన వారిలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఉన్నారు. వీరందరూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని శ్రీధర్ బాబును కోరగా.. తమ పార్టీలోకి రావాలంటూ మంత్రి శ్రీధర్ బాబు బహిరంగంగానే ఆహ్వానించారు. ఈ ఆరుగురిలో అరికెపూడి గాంధీ ఇవాళ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగతా ఐదుగురితో చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేల చేరిక ఆదివారం కూడా ఉండనుందని తెలిసింది.

బీజేపీతో టచ్‌లో
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- కానీ రాజీనామా చేసి రావాలని షరతు విధిస్తుండటంతో వెనుకడుగు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్ చేర్చుకుంటోంది
- రాష్ట్రంలో ఎప్పుడైనా... ఏమైనా జరగవచ్చు
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలామంది బీజేపీతో టచ్‌లో ఉన్నారని... కానీ రాజీనామా చేసి రావాలని షరతు విధిస్తుండటంతో వెనకడుగు వేస్తున్నట్లుగా ఉందని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎప్పుడైనా... ఏమైనా జరగవచ్చునని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి అవినీతి పాలనపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రజాక్షేత్రంలో వారి అవినీతిని ఎండగడతామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అమలు చేయలేదన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 419 హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో అప్రతిష్ట మూటకట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కేంద్రం ఇచ్చిన అమృత్ పథకం నిధుల టెండర్లలో జరిగిన అవినీతిని నిరూపించేందుకు తాము సిద్ధమన్నారు. గ్లోబల్ టెండర్లలో 40 శాతం లెస్‌కు

పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. పాలనలో జవాబుదారీతనం... పారదర్శకత లేవన్నారు. పేరుకే ప్రజాపాలన అని విమర్శించారు. ప్రజాదర్బార్ కనిపించకుండా పోయిందన్నారు. ప్రజాపాలన పేరు మీద రాక్షస పాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ బాబా.. డజను దొంగలుగా పాలన తెలంగాణలో నడుస్తోందని విమర్శించారు.

గంజాయి రవాణా ముఠా అరెస్ట్

- 6 కేజీల గంజాయి స్వాధీనం
- ముగ్గురి అరెస్టు, పరారీలో మరొకరు
- గంజాయి నియంత్రణకు సహకరించాలి
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. వారి నుంచి ఆరు కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే వివరాలు వెల్లడించారు. గణపురం ఎస్ఐ సాంబమూర్తి సిబ్బందితో గాంధీనగర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనబడగా వారిని కస్టడీలోకి తీసుకొని విచారించారు. వారి వద్ద బ్యాగులో అర కేజీ గంజాయి గుర్తించి పూర్తి స్థాయిలో విచారించగా మరో ఐదున్నర కేజీల గంజాయితో పాటు మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరు బీహార్ కు చెందిన గణేష్ ఠాకూర్, మింటు కుమార్, చందన్ పాశ్వాన్ గా గుర్తించామని, దాదాపు ఆరు నెలలుగా చెల్పూర్ లోని రైస్ మిల్లులో పని చేస్తున్నారని వివరించారు. ఈ క్రమంలో యూపీకి చెందిన ప్రదీప్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ రేట్లకు అమ్ముతూ జల్సాలకు అలవాటుపడ్డారని విచారణలో ఒప్పుకున్నట్లు తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని, మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వర్తించిన డీఎస్పీ ఏ.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్, గణపురం ఎస్సై సాంబమూర్తి, సిబ్బంది నేతాజీ, శ్రీనివాసులును ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించారు.

వివరాలు వెల్లడిస్తున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

- నాన్ లేఅవుట్ ప్లాట్లకు దర్జాగా రిజిస్ట్రేషన్లు
- అక్రమ వెంచర్లను ప్రోత్సహిస్తున్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు
- గజానికి రూ.2 వందలపైనే ముట్టజెప్పుతున్న రియల్టర్లు
- అక్రమార్జన కోసం నిబంధనలకు పాతరేస్తున్న కొందరు సబ్ రిజిస్ట్రార్లు
- అక్రమ వెంచర్ల వ్యవహారంపై నిఘా విభాగాల ఆరా
- రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కేంద్రంగా దందా

రియల్ డీల్!

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

కొందరు రియల్టర్ల ఆగడాలు మితి మీరుతున్నాయి. అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారు. తమ రియల్ దందాకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలనే అడ్డాగా మార్చుకుంటున్నారు. సబ్ రిజిస్ట్రార్లు, రిజిస్టేషన్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ఆఫర్స్ తో దర్జాగా అక్రమాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. స్వప్రయోజనాల కోసం అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసంచేస్తూ సర్కార్ ఆధాయానికి భారీగా గండికొడుతున్నారు. రియల్టర్లు విసిరే కాసులకు కక్కుర్తిపడుతున్న కొందరు సబ్ రిజిస్ట్రార్లు రూల్స్‌ను తుంగలో తొక్కి అక్రమాలకు సహకరిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ వెంచర్లకు అధికారులే అండగా నిలుస్తుండటం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసిన సబ్ రిజిస్ట్రార్లు కొందరు బరితెగించి నాన్ లేవుట్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతిఫలంగా గజానికి రూ. 2 వందలకుపైనే రియల్టర్ల నుంచి పుచ్చుకుంటున్నట్లు తెలిసింది. ఏరియా డిమాండ్, మార్కెట్ ధరను బట్టి రియల్టర్లు గజానికి రూ. 300, రూ.400 వందల వరకు కూడా ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో ముందు డీల్ కుదుర్చుకొన్న తర్వాతే వెంచర్ల కోసం భూములు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాజాగా హనుమకొండలో రెడ్డిపురం వద్ద హైవే సమీపంలో నాలుగున్నర ఎకరాల్లో అక్రమ వెంచర్ వెలిసినట్లు తెలిసింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ అక్రమ వెంచర్ల వ్యవహారంపై నిఘా విభాగాలు కూడా లోతుగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

- అక్రమార్జనే లక్ష్యం

ప్రభుత్వ నిబంధనల మేరకు నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయకూడదు. కేవలం లే అవుట్ ప్లాట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. కానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొందరు సబ్ రిజిస్ట్రార్లు అక్రమార్జన కోసం ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తున్నారు. నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయకూడదని నిబంధనలు స్ పష్టంగా చెబుతున్నా అవేమీ పట్టించుకోట్లేదు. ముందుగానే రియల్టర్లతో కుదుర్చుకున్న అవగాహన మేరకు నాన్ లేఅవుట్ ప్లాట్లను దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇందుకోసం గజం లెక్కన ఒక్కో గజానికి రూ. 200 నుంచి రూ.400 చొప్పున రియల్టర్లు ముట్టజెప్పుతున్నట్లు తెలిసింది. గ్రేటర్ వరంగల్ పరిధితో పాటు ఉమ్మడి జిల్లాలో డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోనూ ఇలాగే ముందుగా కుదిరిన అవగాహన ప్రకారం గజం లెక్కన ముడుపులు ముట్టజెబుతున్నట్లు సమాచారం. ఉదాహరణకు నాన్ లేఅవుట్ వెంచర్ లోని 200 గజాల ప్లాటు ఒకటి రిజిస్ట్రేషన్ చేస్తే సంబంధిత రియల్టర్ ఒక్కో గజానికి రూ.200 చొప్పున లెక్క వేసుకుంటే రూ. 40 వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డీల్ మేరకు ముట్టజెప్పుతున్నట్లు తెలిసింది. ఈ లెక్కన 500 గజాల ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు రూ.1 లక్ష సమర్పిస్తున్నట్లు సమాచారం. ఇలా సబ్ రిజిస్ట్రార్ల ప్రోత్సాహం వల్లే అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలపై ఇటీవల ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ సస్పెండైన విషయం తెలిసిందే. నాన్ లే అవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం నిబంధనలకు విరుద్ధం అనేది ఈ ఘటన నిదర్శనం. అయితే నాలేఅవుట్ ప్లాట్లను దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తున్న ఇతర సబ్ రిజిస్ట్రార్ల విషయంలో రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు చూసి చూడనట్లుగా ఉంటుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో దర్జాగా అందిన కాడికి దండుకోవడానికి కొందరు సబ్ రిజిస్ట్రార్లు ఓపెన్ గా రియాల్టర్లతో అవగాహన కుదుర్చుకొని నాను లే ఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేస్తుండటం, తద్వారా అక్రమ వెంచర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తుండటం, తమ స్వప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుండటం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. తాజాగా ఈ వ్యవహారంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తుండటం హాట్ టాపిక్ గా మారింది.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై పవన్ కుమార్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు. శనివారం మండలంలోని బెంగుళూరు గ్రామంలో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి నంబర్ ప్లేట్లు లేని 19 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నిషేధిత గుట్కా, గుడుంబా విక్రయిస్తే చట్టపేరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువకులు చెడు వ్యసనాలు దూరంగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, పలిమేల ఎస్సై తమాషా రెడ్డి, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం

అక్షర దర్బార్ మల్హర్: తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డిని తాడిచర్ల మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, సురేష్ రావు, బొబ్బిలి రాజు, అర్ని ఉదయ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

క్రిప్టో కరెన్సీ మోసం

- రూ.5 కోట్ల పెట్టుబడితో రూ.15 కోట్లు వస్తాయన్న చీటర్లు

- ఢిల్లీకి చెందిన ముగ్గురు నేరస్తుల అరెస్ట్

అక్షర దర్బార్, వరంగల్: క్రిప్టో కరెన్సీలోకి మార్చి లాభాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ఢిల్లీకి చెందిన ముగ్గురు వ్యక్తులను వరంగల్ మట్టెవాడ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మట్టెవాడ ఇన్ స్పెక్టర్ టి గోపి కథనం ప్రకారం... వరంగల్ లోని బ్యాంకు కాలనీకి చెందిన ఒక వ్యాపారవేత్తకు ఇటీవల కొందరు నేరస్తులు ఢిల్లీ నుంచి వాట్సాప్ కాల్ చేశారు. రూ.5 కోట్లు పెట్టుబడి పెడితే రూ. 15 కోట్లు వస్తాయని నమ్మించారు. దీంతో సదరు వ్యాపారవేత్త నేరస్తుల సూచన మేరకు హైదరాబాదులో గల ఒక ఇంట్లో రూ.5 కోట్లు ఇచ్చాడు. ఆ ఇంట్లో ఉన్న వ్యక్తి వ్యాపారవేత్త ఇచ్చిన రూ.5 కోట్లను హవాలా రూపంలో ఢిల్లీకి పంపాడు. తర్వాత ఈ వ్యాపారవేత్త అకౌంట్ లో ఎలాంటి డబ్బు జమ కాలేదు. ఫలితంగా మోసపోయానని గుర్తించి రెండు నెలల క్రితం మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మట్టెవాడ పోలీసులు ఢిల్లీలో నేరస్తులు సుమిత్ సింగ్, కరందీప్ సింగ్, సచిన్ శుక్లాలను అరెస్టు చేసి, శనివారం వరంగల్ న్యాయమూర్తి ముందు హాజరు పరిచగా రిమాండ్ చేశారు. ఏదైనా సంస్థలో పెట్టుబడి పెడితే రెండింతలు, మూడింతలు వస్తాయని చెపితే ఎవరూ నమ్మొద్దని ఇన్ స్పెక్టర్ గోపి సూచించారు.

మహిళా సంఘాలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి

మహిళా సంక్షేమంతోనే దేశాభివృద్ధి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దీక్షకుంట్లలో అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షర దర్బార్, నెక్కొండ : మహిళల సంక్షేమంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనందిస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో గణేష్, విఘ్నేశ్వర గ్రామైక్య సంఘాల మహిళా కమ్యూనిటీ హాల్ ప్రహరీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధే లక్ష్యంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మహిళలకు కేటాయించిన అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడంలో దీక్షకుంట గ్రామం ముందున్నందున ఒక మహిళకి నెలకి రూ.15వేల ఆదాయం వచ్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. సంఘాల ద్వారా మహిళలు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా సంఘాలకి చెక్కులను అందజేశారు. కాగా బ్యాంకు లింకేజీ నుంచి కీర్తన, కావ్య, ఇందిరా గ్రూపులకు రూ.15 లక్షల చొప్పున మొత్తం రూ.45 లక్షల రుణం కాపీని అందించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఎంపీడీవో వీరేష్ గౌడ్, దీక్షకుంట స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈ రాజకుమార్, బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల పొగ..
ప్రయాణికుల ప్రయాస

- తొర్రూరు-మానుకోట ప్రధాన రోడ్డు పక్కనే బట్టీలు
- నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే రహదారి
- పొగ, బూడిదతో రాకపోకలకు ఇబ్బందిగా మారిన వైనం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు

అక్షర దర్బార్,తొర్రూరు : మంచు రోడ్డును కప్పేసిందనుకుంటే పప్పులో కాలేసినట్లే.. అది మంచు కాదు.. ఇటుక బట్టీల నుంచి వచ్చే పొగ. మహబూబాబాద్–తొర్రూరు ప్రధాన రహదారిపై వందలాది వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇటు జిల్లా కేంద్రం మహబూబాబాద్ కు నిత్యం ఏదో ఓ పనిపై ప్రజలు వెళ్తూనే ఉంటారు. అటు తొర్రూరు ప్రధాన వాణిజ్య కూడలి కావడంతో అవసరాల కోసం జనం వెళ్తారు. ఇలాంటి ప్రధాన రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి వాహనదారులకు ఇక్కట్లు తెప్పిస్తున్నారు. ఇటుక బట్టీల నుంచి వచ్చే దట్టమైన పొగ రోడ్డుపైకి వ్యాపించి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. రోడ్డుపై దట్టమైన పొగ కారణంగా తరుచూ ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.. గాలి దూమారం వచ్చిన సందర్భంగా బూడిద కొట్టుకొచ్చి కండ్లల్లో పడుతోందని వాహనదారులు, బాటసారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇటుక బట్టీలు కొనసాగుతున్నప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో వారి పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటుక బట్టీల బాధ్యులపై చర్యలు తీసుకొని రోడ్డుకు దూరంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

రూ.12.15 కోట్లతో
కోటంచ ఆలయం అభివృద్ధి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి: రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రూ. 12 కోట్ల 15 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్, అధికారులు, కాంగ్రెస్ నేతలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.12కోట్ల 15 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిర్మాణ పనులను సంవత్సరం తిరిగే లోపు పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

చేపట్టబోయే పనులు ఇవే...

ఆలయంలో విమాన గోపురం, అర్థ మండపం, మహామండపం పనులను రీ– కన్ స్ట్రక్షన్ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, అద్దాల మండపం, అల్వార్ నిలయం, పాకశాల, అన్నదాన సత్రం, క్యూలైన్ల ఏర్పాటు, డ్రైనేజీ, భక్తుల కోసం కాటేజీలు, సాలహారం కాంపౌండ్ వాల్, ఓ హెచ్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్, ఆఫీస్ బిల్డింగ్, అర్చకులు ఉండేందుకు వసతి గృహాలు, రేగొండ క్రాస్ రోడ్డులో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆర్చి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా, రూ.59 కోట్లతో బుద్దారం నుండి కొడవటంచ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని త్వరలో నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకుడు బుచ్చమాచార్యులు ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మల్లారంలో మిషన్ భగీరథ
నీరు అందించాలి

అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మంథని సమ్మయ్య

అక్షర దర్బార్ మల్లార్ : మండలంలోని మల్లారం గ్రామంలో తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మంథని సమ్మయ్య తెలిపారు. గ్రామానికి తాగునీటి సరఫరా లేక బోర్లు, బావులను ఆశ్రయించాల్సి వస్తోందని, అధికారులు స్పందించి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేయాలని ఆయన కోరారు.

మాజీ ఎమ్మెల్యే పెద్దివి
శవ రాజకీయాలు..

చెన్నారావుపేట కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య మోహన్ నాయక్

భూక్య మోహన్ నాయక్

అక్షర దర్బార్, చెన్నారావుపేట : నర్సంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నాడని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య మోహన్ నాయక్ విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.. పదహారు చింతల తండాలో జరిగిన జంట హత్యలపై పెద్ది సుదర్శన్ రెడ్డి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. సకాలంలో బిల్లులు రాక అమృతండాకు చెందిన గిరిజన యువ నాయకుడు ఆత్మహత్య చేసుకుంటే బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి జాడ లేకుండా పోయిన విషయం మండల ప్రజలకు తెలుసునని అన్నారు. మా నాయకుడు ప్రజల్లో ఉండే మనిషని, ఎమ్మెల్యే దొంతిపై మాజీ ఎమ్మెల్యే అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.

ప్రజాధనం.. ఇష్టారాజ్యం

- సీసీ రోడ్డుకు అడ్డుగా కంచె
- తాజా మాజీ సర్పంచ్ తీరుపై ప్రజల ఆగ్రహం
- అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్

సీసీ రోడ్డుకు అడ్డంగా కంచె వేసిన తాజా మాజీ సర్పంచ్

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచర్ల మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బాటసారులకు తప్ప బైకులకు, వాహనాలకు పర్మిషన్ లేదంటూ ప్రజలకు హుకుం జారీ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. తాడిచెర్ల తాజా మాజీ సర్పంచ్ తన ఇంటి ముందు నుంచి హనుమాన్ సెంటర్ వరకు పంచాయతీ నిధుల నుంచి సీసీ రోడ్డుతో పాటు మెటల్ రోడ్డు వేశారు. ఈ రోడ్డు ప్రజల సౌకర్యార్థం వేసినట్లు గతంలో బీరాలు పలికిన సర్పంచ్ ఇప్పుడు మాత్రం రోడ్డు గుండా ప్రజలు నడిచేందుకు మీ జాగీరు కాదని ఇటు వైపు ఎవరూ నడవవద్దని.. రోడ్డుకు అడ్డంగా ఫెన్సింగ్ స్తంభాలను వేసి రహదారిని మూసి వేశారు. ప్రజాధనంతో వేసిన రోడ్డుపై ప్రజలను నడవనీయకుండా నియంతలాగా వ్యవహరిస్తున్న తాజా మాజీ సర్పంచ్ తీరుపై విచారణ జరిపి సీసీ రోడ్డును ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించకుంటే కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

మృతుడు సుధాకర్(ఫైల్)

అక్షర దర్బార్, మామునూరు: ఖిలావరంగల్ మండలం మామునూరు సమీపంలో వరంగల్–ఖమ్మం రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో హోంగార్డు వడ్డేపల్లి సుధాకర్ (50) మృతి చెందాడు. మామునూరులోని ఫోర్త్ బెటాలియన్ వద్ద విధులు నిర్వహించేందుకు కాలినడకన వెళ్తున్న హోంగార్డు సుధాకర్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు.